# దయ్యాలు లేవు జాగ్రత్త!

జ్యేష్ఠ



వీడితో నడవడం అందుకే నాకు భయం.

ఇంట్లోంచి వీధిలోకి రావడం బాణంలా వస్తాడు. ఓ పది గజాలదాకా ఎవరూ అంత స్పీడుగా నడవలేరు. ఇంక ఆ తర్వాత రోడ్డు రోలర్ లాంటి మందగొడి నడక మా గోపాల్‌ది.

నేనూ, గోపాలూ కొండ్రగుంట అగ్రహారం వెళ్ళాలి. రైలూ, బస్సూ అయ్యాక పొలం గట్టుమీంచీ, పుట్ట రోడ్డు మీంచీ వెళ్ళాలి. లేదా పక్కల కాలవ మీద నావలో వెళ్ళచ్చు. "నావ పంపిస్తారు ఆగరా నాయనా" అంటే "అయ్య వచ్చేదాకా అమావాస్య ఆగుతుందా" అన్నట్టు వీడు నడక మొదలెట్టాడు. మొదట మూడు మైళ్ళూ ఉధృతంగా నడిచాం. అంతే సంగతులు. గోపాల్ నడక ముప్పైఆరో నెల గర్భిణీతో ఉన్న స్త్రీకి తగిన స్థాయికి వచ్చేసింది. నాకు ఒకటే తొందర.

ఈ ప్రయాణంలో నాతప్పు కొంత వుంది. కొండ్రగుంట అగ్రహారీకుడూ, ఊరికెల్లా పెద్ద మనిషీ అయిన మా పెదనాన్న వ్రాసిన ఉత్తరం ఈ గోపాలానికి చూపించడమే నా తప్పు. గోపాల్ ఆధునిక భావాలు బోలెడున్న నా బాల్య స్నేహితుడు. స్నేహానికీ, భావాలకీ సంబంధం వుండక్కర్లేదు అనడానికి మా స్నేహమే తార్కాణం. నాకు భావాలున్నాయి, గోపాలానికి అభ్యుదయ భావాలున్నాయి. అయినా నేం జత విడని జంట, లారెల్ హార్డీ, కరటక దమనక అని ముద్దు పేర్లు తెచ్చుకునేంత ఇంటిమేట్‌గా వుంటాం. ముళ్ళపూడి ఓ కథలో వ్రాసినట్టు బాస బాపే స్నేను స్నేనే!

మా పెదనాన్న కష్టం సుఖం ఏది ఏదో నాకు ఎలాగా తెలీదుకదా అనే నిర్లక్ష్యంతో మామూలుగానే నాకర్థంగాని విధంగా అన్ని విషయాలూ వివరంగా (మూడు రూళ్ళ కాగితాల నిండా) వ్రాసి చివర 'బురి నాయుడుగారి పెద్ద పాలేరు పెళ్ళాం ఆదెమ్మకి దెయ్యం పట్టిన కారణంగా పొలం పనులు కొంచెం మందగించి నాయుడు బెంగెట్టుకున్నాడని' కొస మెరుపొకటి తగిలించాడు. ఆ ఉత్తరంలో వున్న దెయ్యం ప్రస్తావన గోపాల్‌కి చాలా ముఖ్యమని గుర్తులేక "ఉత్తరం చదవ్వోయ్. చాలా సార్లు మా పెదనాన్న దస్తూరీని సరిగ్గా చదివి అర్థం చెప్పినందుకే మలంపల్లి వారికి పాత శాసనాలు చదవడం అంత సులువైపోయిందట. నీకేమైనా తెలుస్తోందా? సరిగ్గా చదివితే నోబెల్ ప్రైజ్ కొట్టొచ్చు" అని అందించాను.

గోపాలం ఉత్తరం చదివి దెయ్యం తనకే పట్టినంత ఉత్సాహంగా ఆడి పోయాడు. గోపాల్ "మూఢవిశ్వాస ఖండన" అనే పత్రిక నడుపుతున్నాడు. ఎందుకంటే వాళ్ళ నాన్న పేరుపొందిన కార్మిక నాయకుడూ, పేరు పొందిన వడ్డీ వ్యాపారస్తుడూనూ. లక్షాధికారి. అభ్యుదయ కాముకుడు. గోపాల్ పుట్టేసరికి ఆయనకి అన్నీ అభావాలే. అంచేత వాడికి ఉన్నవ మార్క్స్ స్టాలిన్ గోరా రాయ్ హరీంద్రనాథ్ రజనీ పామిదత్తు అనే పేరు మాత్రం ఆయన ఇవ్వగలిగాడు.

ఇవ్వడు నీడం చేతో, ఐదు లక్షలు ఇవ్వగలడు గోపాల్ వాటాగా. అంచేత గోపాల్ ప్రతిక నడుపుతానంటే ఆయన మురిసిపోయాడు.

గోపాల్ మనుషుల "నమ్మని" మూఢ నమ్మకాలని ఖండించడంలోనూ, కొన ఊపిరితో వున్న దురాచారాలను గొప్ప ప్రమాదాలుగా చూపడంలోనూ చాలా నేర్పరి.

మా పెదనాన్న ఉత్తరం పదే పదే చదివి మురిసిపోయాడు గోపాల్. "రాజా, ఈ దెయ్యాలవల్ల ఎంత నష్టమో చూశావా. శ్రీమతి ఆదెమ్మ అమాయకురాలు. పల్లెటూరి అజ్ఞాన వంతురాలు. శ్రమజీవి. దెయ్యాలు అసలు లేవు. కాని తరతరాలుగా పాలకవర్గాలు, పురోహిత బృందం కలిసి ప్రజలని తమ అదుపు ఉంచుకోడానికి కల్పించిన నమ్మకాలివి. బుల్నాయుడు చాలీ చాలని పొలంతో కష్టాలు పడుతున్న పేదరైతు. అతనికి శ్రీమతి ఆదెమ్మ భర్తయైనా – పేరుంగా లేదు. మీ పెదనాన్నకి శ్రమజీవులంటే ఎంత చులకన! అతని పేరు మాటవరసకైనా రాశాడా – అతని సహచరుడు తన భార్యకు దెయ్యం పట్టిందనే భయంతో కుమిలిపోతూ పొలానికి రావడానికి కూడా జవసత్త్వాలు లేనంత క్షీణించిపోతుంటే ఈ పూజారులూ, స్వామీజీలు ఏం చేస్తున్నారు? బుల్నాయుడు ఏమైతే వాళ్ళకేం? శ్రీమతి ఆదెమ్మ భర్త ఎంత బాధపడితే వాళ్ళకేం. ఈ సంఘానికి హృదయం లేదు. అది మంచి స్త్రీని అణిచి ఉంచడమే ఈ క్రూర సామాజిక వ్యవస్థ లక్షణం. కాని ప్రజలు తిరగబడతారు" అంటూ రకరకాలుగా (మొసలి కన్నీరు కార్చడానికి ప్రయత్నిస్తూ) లెక్చరిస్తుంటే కూడా నాకు రాబోతున్న ప్రమాదం తెలీలేదు.

మధ్యలో సిగరెట్ వెలిగించడానికి ఆగి "కొండగుంట అగ్రహారం వెళ్ళాలి మనం. ఈ ఘోరకలిని నిశితంగా అధ్యయనం చెయ్యాలి. వీలైతే ఈ ఫ్యూడల్ కేపిటలిస్టు వలసదారీ కుట్రని వమ్ము చెయ్యాలి. వ్యాసం రాసి ప్రకటించాలి. నువ్వు ఇంగ్లీషులో రాద్దుగాని – ఈ దెయ్యాల సాంఘిక పీడ ఇంకానా ఇకపై సాగదు" అంటూ ఉద్రేక పడిపోయాడు. నాకు అదేం బలహీనతో కాని గోపాల్ మాటకి ఎదురు చెప్పలేను. వాడంటే నాకెందు కిష్టమో నాకే తెలీదు. అయినా నిరాశతో "నాకు సెలవు లేదురా, నీలా కాదురా. మా బాస్ సెలవు లేదంటే జీతం నష్టం మీద వెళ్ళాలి. నేనూ నా కుటుంబం మల మల మాడిపోతాం" అని వాడి భాషలోనే అని చూశాను.

"రాజా! నువ్వు నా స్నేహితుడివేనా?"

"ఊఁ కాని–"

"కానీ లేదూ పైసాలేదు. మనం కలిసి ఒకటో క్లాసు నుంచీ చదువుకున్నామా?"

"అది నా తప్పు కాదు, మా నాన్నది."

"కాపీ జోకులు తర్వాత వింటాగాని, ఎప్పుడు వెళ్దాం?"

"రాత్రి రైలుంది. ఉదయం మూలపాలెం చేరతాం. అక్కణ్ణుంచి నాలుగు మైళ్ళు నడవాలి" జడిపిద్దామని ఓ మైలు ఎక్కువ చెప్పాను.

"నాలుగుమైళ్ళు నడవాలా." కొంచెం తటపటాయించాడు కాని రానన లేదు. సగర్వంగా తప్ప చెప్పి, "దీనర్థం తెలుసా. ఒక వీరుడు అంటే నాలాంటివాడు ఈ మూఢనమ్మకాల పోరాటంలో చనిపోయినా వేలకొలదీ వస్తారని."


రాత్రి రైల్లో మాకు ప్రయాణం చాలా సుఖంగా గడిచింది. మొదట రైలు పెట్లో ఇరుగ్గానే వుంది గాని గోపాల్ మూఢ విశ్వాస ఖండన అంటూ లెక్చర్ మొదలెట్టి ఊదరగొట్టేసరికి నిలుచున్న వాళ్ళు, సీట్ల మీద దున్నవాళ్ళు పరమకొని "ఇంక బజ్జుందామా" అనుకుంటున్న వాళ్ళూ కూడా నెమ్మదిగా పక్క పెట్టెకి జారుకోడంతో మా ఇద్దరికీ పడుకునే వీలు కలిగింది. రాత్రంతా కోడై కూశాడు గోపాల్.

పన్నెండు గంటలకి గుడివాడ స్టేషన్లో టీ తాగుతూ 'హోవా' అని ఆవులిస్తూ "పడుకుందాం రాజా. మనుషులకి ఎడ్యుకేట్ అయినోళ్ళు సైంటిఫిక్ అవుట్ లుక్ ఉన్నోళ్ళు. పల్లెటూళ్ళో, పాపం, చదువు లేనివాళ్ళ మూఢ నమ్మకాలు. మన దేశానికి గ్రామాలే వెన్నెముక. దాన్ని దెబ్బ తీస్తున్నది ఈ దెయ్యాల భయం. ప్రత్యక్షంగా మీ కళ్ళ తెరు ఈ మూఢ విశ్వాసాలు పోవాలంటే ఆధునిక విజ్ఞానమే మందు" అని వున్న నిద్రని చెడగొట్టుకుంటూ వాగుతుంటే,

'ఒరేయ్ టీ తాగి నోరు మూసుకుని పడుకో. లేపోతే నేను కూడా మరో పెట్టెకి వెళ్ళిపోతాను ఖాళీగా వుంది కదా' అని నాలుగు దెయ్యాలొచ్చి నా బెర్తుమీద కూర్చుంటాయి. నా టీతో చెప్పు నీ థియరీలు ... గుడివాడ దెయ్యాలకి ప్రసిద్ధి" అన్నాను దుప్పటి ముసుగు తీసి.

దెబ్బకి దెయ్యం దడుసుకుందిట. నా బెదిరింపుతో గోపాల్ దుప్పటి పర్చుకు పడుకుని రెండు నిమిషాల్లో గుర్రు పెట్టడం మొదలెట్టాడు.

విజయవాడ స్టేషన్ వచ్చేస్తుంటే పంచీలు సర్దేసి గోపాల్ని లేపటం అనే






## పాక్ ప్రధానిగా శ్రీమతి భుట్టో?

పాకిస్థానీ పీపుల్ పార్టీ కోరినట్లయితే నవంబరు 17 న జరిగే ప్రధాని ఎన్నికలో పోటీ చెయ్యడానికి తాను సిద్ధమని భుట్టో సతీమణి బేగమ్ నస్రత్ యిటీవల అన్నారు.

గృహనిర్బంధం నుంచి విడుదలైన 36 గంటల లోపే జరిగిన ఒక యింటర్వ్యూలో మాట్లాడుతూ "పార్టీ కార్యకర్తలు కోరితే ప్రధాని పదవీ బాధ్యతలను స్వీకరించడానికి నేను తయారుగా ఉన్నాను. కీ. శే భుట్టో అంకురార్పణ చేసిన రాజకీయ పోరాటాన్ని కొనసాగిస్తాను. ఛైర్మన్ (భుట్టో) కూడా అలా కొనసాగించమనే నన్ను కోరారు" అన్నారు బేగమ్ నస్రత్ భుట్టో. భుట్టో అనంతరం పి. పి. పి అధ్యక్షురాలిగా ఆమె ఈ మధ్యనే ఎన్నికైనారు.

జైల్లో భుట్టోని చిత్రహింసలకి గురి చేశారని వెలువడుతున్న వార్తల పై వ్యాఖ్యానిస్తూ, "అవి నిజమేనని నా భయం. ఉరి తీయడానికి ముందు 21 నెలలు భుట్టోపై వారి అమానుషమైన, ఆటవికమైన చర్యలు నాకు తెలుసు. అంత కంటే యిప్పుడు వస్తున్న వార్తలు ఎక్కువేమీ కాదు" అన్నారు బేగమ్ నస్రత్.

మధ్యలో భుట్టో కుమార్తె బేనజీర్ కల్పించుకుంటూ "మా కుటుంబానికి అందుతున్న వార్తలని బట్టి మా తండ్రిని ఉరి తీసే ముందు రాత్రి ఆయన ఏదో పత్రంపై సంతకం చెయ్య నిరాకరించిన కారణంగా ఆయన తల వెనక భాగంలో పిస్తల్‌తో మోదారని దాంతో ఆయన ఆ రాత్రంతా స్పృహ లేకుండా పడిఉన్నారని తెలిసింది" అని చెప్పింది.

"ఉరి తీయబడిన నాయకుడు పార్టీ వారికీ, పాక్ ప్రజలకూ యిచ్చిన అంతిమ సందేశాన్ని నవంబరు ఎన్నికలలోగా జరిగే బహిరంగ సభలో వెల్లడి చేస్తాము" అన్నారు భుట్టో (రాజకీయ ఉద్యమ) వారసులైన ఆ యిద్దరు మహిళలు.

ఉద్యమం మొదలెట్టాను. పావుగంట అయినా లేవటంలేదు వాడు. ఓసారి కళ్ళు తెరిచి "కలకత్తా ఇంకా అప్పుడే రాదురా— సాయంత్రమవుతుంది" అని నాకు ధైర్యం చెప్పి సర్దుకు పడుకున్నాడు. నేను వీపు మీద చరిస్తే ఎంతో ఓర్పుగా "కలకత్తా కాళీ నాలుక సీతాలు అందం లావిక కావాలోయ్ వన కవనానికి" అని అనునయించాడు నన్ను. అప్పుడు వాడి మొహంమీద చన్నీళ్ళు పోయక తప్పలేదు నాకు.

వెంటనే కంగారుగా లేచాడు గోపాల్. "పద ఊరొచ్చేసింది. అలా మొద్దులా కూర్చుంటావేం" అని నన్ను తొందర పెడుతూ ఒక్క ఎడం కాలికే చెప్పు తొడుక్కుని దిగబోయాడు రైల్లోంచి. నేను వాడి కుడికాలి చెప్పుతోనే వాడిని కొట్టి "ఆగవోయ్ స్టేషనింకా రాలేదు" అని కూర్చోపెట్టాను.

తరువాత నిడదవోల్లో రైలు దిగడం, నరసాపురం బస్సెక్కడం సులువుగానే జరిగాయి. బస్సు దిగి రిక్షా మీద నక్కల కాలవ ఒడ్డుకి చేరాం. సూర్యోదయమవుతోంది.

## దెయ్యాలు లేవు జాగ్రత్త

"నావ వస్తుందేమో ఎక్కి వెడదాం గోపాల్" అన్నాను, ఉత్సాహంగా తోక తిప్పుకుంటూ పరుగెడుతున్న కుళ్ళు కాలవని చూస్తూ.

"నావ! నావెందుకు? నావతో మనకేం పని? ఇలా కాస్తగట్టునే నాలుగడుగులు వేస్తే ఎనిమిదింటికల్లా కొండ్రగుంట చేరతాం. నాలుగడుగులేగా." అని కొండ్రగుంట వేపు నడవసాగడు గోపాల్.

"ఎనిమిదింటికి అంటే రాత్రి ఎనిమిదింటికేనా?"

క్షణాల్లో నాకంటే పదిగజాలు ముందుకు పోయిన గోపాల్ నా మాటలు వినకపోయినా ఆగిపోయాడు. కాళ్ళల్లో పెట్రోల్ అయిపోయింది! నేను వాణ్ణి అందుకున్నాను పది సెకన్లలో. గోపాల్‌తో కలిసి నడిచే దుస్థితి ప్రారంభమైంది. నేను కార్ల్ జటోపెక్‌ని కాదు కాని, కాస్త యోగాసనాలు టి. ఎం. చేస్తున్నానేమో గంటకి నాలుగు మైళ్ళు సులువుగా నడవగలను. కాని గోపాల్‌కి అలాంటి ఫ్యూడల్ ప్రక్రియలేమీ నచ్చవు. తిన్నది అరగదు; అరిగేది తినడు. రాత్రి నిద్ర పట్టదు; పగలు చక్కగా పడుతుంది. అది పుస్తకాలూ, సిద్ధాంతాలూ చూస్తే మారేది కాదుగా. అంచేత గోపాల్ నేను నాలుగడుగులు వేస్తే తను ఒకటి వేస్తూ నన్ను తిడుతూ వెనకాలే వస్తున్నాడు. నేను రెండు నిముషాల కొకసారి ఆగవలసి వస్తోంది.

అలా ఒక గంటలో మైలున్నర నడిచాం. అక్కడ్నుంచి షేరం నక్కల కాలవ మీంచి పోతున్న రోడ్డెక్కాలి. నాకు నూరడుగుల (అంటే, పది నిమిషాల) దూరంలో వున్న గోపాల్‌ని చూస్తూ వంతెన గోడమీద కూర్చున్నాను.

"మాంగారో, ఇదేనేంటి రాక! ఇటూ— తుమ్మచెట్టు పొలం దిమ్మమీద. యిలా రావయ్యా మాంగోరూ!" అని కేక వినపడింది. కేకవేపు చూశాను. ఫర్లాంగు దూరంలో దిమ్మమీదున్న పాక పక్కని నించుని చేతులూపుతున్నాడు సుబ్బిరెడ్డి. సుబ్బిరెడ్డి మా నాన్నకి ఒకటో క్లాసులో క్లాస్‌మేట్. ఊళ్ళో పెద్ద రైతుల్లో ఒకడు. నాకు అల్లుడి వరస. నన్ను చిన్నప్పుడు ఎత్తుకుని ఆడిస్తున్నరోజుల్లోనే పెద్దయ్యాకా నాకు పుట్టే కూతుర్ని తనకిచ్చి పెళ్ళి చేయాలని మొదలెట్టినా అంగీకారంకూడా పొందాడు. "బామ్మర్ది" తో సంబంధం అతనికి తప్పనని కొండవాడు చెప్పాడుట. ఒస్తున్నా నన్నట్టు సైగలు చేసి గోపాల్ నా మాట వినే దూరానికి చేరాక "గోపాల్, సుబ్బిరెడ్డి అని — నా కాబోయే అల్లుడేలే — పిలుస్తున్నాడు. కాస్త స్పీడు పెంచు" అన్నాను.

"ఎవరు సుబ్బిరెడ్డా? అయితే ఫరవా లేదు. మనకి కాఫీ ఇస్తాడా?" అని వేగంగా వచ్చేశాడు గోపాల్.

"కాఫీ ఏంఖర్మ తింటే తేగలూ, కొబ్బరి బొండాలూ, అచ్చయ్య హోటేల్‌లో చేసిన ఇడ్లీలూ అన్నీ పెడతారు మనకి."

"అయితే పద. హర్రీ అప్" అంటూ మళ్ళీ మామూలు (పెళ్ళి) నడకలో కొచ్చేశాడు గోపాల్.

నేను వాడి చూసి "ఒరే ఇంతసేపూ — తొంభైతొమ్మిది నిమిషాలు నీ నడక భరించాను. నూరో నిమిషం పది సెకన్లుంది.

# దెయ్యాలు లేవు జాగ్రత్త

నాతో సమంగా నడిచావో సర్వ్యాలేదు, లేక పోతే నీ అసలు పేరు సుబ్బిరెడ్డికి చెప్పేస్తాను." అని బెదిరించాను. తప్పు లేదు మరి. మనిషి ఓర్పుకీ ఓ హద్దుంది.

వాడి పేరు (ఉన్నవ లక్ష్మి వగైరా ఏటూ జెడ్ పామీదత్తు) గొప్పదేకాని ఆ గొప్పదనాన్ని గుర్తించే స్థాయి రాలేదు తెలుగు దేశంలో ఎవరికీ. స్కూల్లోనూ, కాలేజీలోనూ, ఏ టీచరేనా నంబర్ కి బదులు పేరుపెట్టి అటెండెన్స్ పిలుస్తుంటే మనవాడి పేరొచ్చేసరికి టీచర్ కే ఏడుపూ, నవ్వూ వచ్చేసేవి. విద్యార్థుల సంగతి సరేసరి.

"నా అసలు పేరు చెప్తానా? నీకు నేనేం ద్రోహం చేశానా? అయినా అది మానాన్న పెట్టిన పేరు నా పూచీ లేదు నా అసలు పేరు హృదయనాథ్ అని పరిచయం చెయ్యి సుబ్బిరెడ్డిగారికి హృదయం ఉన్న మనిషిలా ఉన్నాడు చూస్తే." అన్నాడు గోపాల్ నేను మిత్ర ద్రోహం ఎలాగూ చేయలేనన్న ధీమాతో.

మేం పొలం గట్లుమీంచి నడిచి అక్కడకు చేరగానే సాదరంగా ఆహ్వానించాడు సుబ్బిరెడ్డి. కుశల ప్రశ్నలూ, తన కాబోయే ఇంకా జన్మించని రెండో భార్య గురించి చర్చ జరుపుతూనే మాకు రకరకాల దాణా అందజేస్తున్నాడు అతను. ఓ పావుగంట పోయాక మేం ఇక్కడికి ఎందికొచ్చిందీ క్లుప్తంగా సూటిగా తొందరగా వాక్యాల్లో చెప్పాడు హృదయనాథ్

దెయ్యాలు లేవనీ, అలాగని శ్రీమతి ఆదెమ్మ కేసుద్వారా ప్రత్యక్షంగా ఋజువు చేస్తాననీ హృదయనాథ్ చెప్పేసరికి సుబ్బిరెడ్డికి వాడంటే అంతదాకా వున్న గౌరవం దెబ్బలుతిన్న దెయ్యంలా మాయమైంది వేర్పుగా నన్ను దూరంగా పిలిచి "మాంగారూ, ఇతనికి పెళ్ళైందా" అన్నాడు గొంతు తగ్గించి.

"లేదు."

"అదన్నదీ సంగతి! పెళ్ళైతేకాని తెలివి బైటపడదు ఎంత చదూకున్నోడికైనా. అందుకే దెయ్యాల లేవంటున్నాడు."

"ఉన్నాయా అల్లుడుగారూ?"

"అదేం ప్రశ్నయ్యా మాంగోరూ. కంటికి కనిపించవన్నట్లా లేదనేయడమేనా పుసుక్కుమని. ఇక్కడ గాలెస్తోంది కదా. అది నీ కంటికి కనిపిస్తోందా అంట."

"లేదనుకో."

"అలాగే దెయ్యాలూను. అందుకేనన్న మాట గాలి అంటూ రాటిని. చదూకుంటే ఉజ్జోగాలు చేయమమ, ఊళ్ళేలమను, కసీ బిసీ ఇంగ్లీషు మాట్లాడమను. అంతేగాని ఇలా ఊళ్ళలోకొచ్చి పెద్దమనుషుల్ని ఇన్సల్టు చేయడం తగదు. గట్టిగా అన్నానని తప్పట్టి రేపు పిల ఇయ్యననవుగదా. రామాంగోరూ అంతా చెప్తాను." అంటూ నన్ను మళ్ళీ పాక దగ్గరికి తీసుకెళ్ళి తాటి దుంగ మీద కూర్చోపెట్టి, "వృద్దైనాదంగారూ దెయ్యాలంటే గాల్లాంటివండి. మనషుల

## రోడ్డుమీద పెళ్ళి

"నిన్ను ప్రేమించాను
మనసెప్పుడో ఇచ్చాను
పెళ్ళి చేసుకుంటాను
కట్నం తీసుకోను"
అని వెంటపడ్డాను.
"వెధవ వేషాలు మాను
పళ్ళురాలగొడతాను
నలుగుర్నిపిలుస్తాను
నీ పెళ్ళి చేయిస్తాను"
అని నిలబడ్డదామె
అది నడిరోడ్డన్నమాట మరిచి,
నెమ్మదిగా కొద్దిగా పరుగు తీశాను నేను

- కొరిమిల్లి సూర్యశంకర్

ఎదవ చావు చస్తే బమ తీరక దెయ్యాలై మనుషుల్ని, చెట్లనీ పట్టుక్కూకుంటారు. అయిపీడ దెయ్యాలంట. కొన్ని మంచివిగా ఉంటాయి. ఆటినీ నేను చూశాను లెక్కలేదు. ఓపాలి ఇక్కడే ఆ కొబ్బరి చెట్టు మీద, మట్టిమీదన్నమాట పడుకుని యిందీ పాటలు పాడింది. ఆ పాటల్నిచ్చక 'ఏంటే బాడఖావు లంజా' అని తిట్టాను. కుస్ కుస్మని నవ్వుతూ ఓ ఆడమనిసిలా వచ్చింది. ధర్మం చెయ్బాబూ అంటూ. పావలా యిచ్చాను. నాకు రత్నాల ఆరం కావాలంది. మళ్ళీ కసిరితే పిల్లిగా మారి పోయి ఆ చింతచెట్టెక్కేసింది. అప్పట్నుంచీ అక్కడే దాని బతుకు. కిందకు దిగదు. కొత్తవాళ్ళని అల్లరి పెడుతుంది అదెల్తే."

"వృదానాదం" కొంచెం కంగారుపడి నట్టు చేతిలోంచి జారిపడిన సిగరెట్టే చెప్తోంది. కాని క్షణంలో తేరుకున్నట్లు కనిపించాడు. "రెడ్డిగారూ మాకో కేస్ స్టడీ ఇచ్చినందుకు థాంక్స్ మీ దెయ్యం మట్టిమీద పడుకుందన్నారు. మట్టిచెట్టు మీదుందా, నేలమీదుందా." ఇలా క్రాస్ ఎగ్జామిన్ చేసి సుబ్బిరెడ్డిని బోల్తా కొట్టించి "నిప్పులాంటి నిజాన్ని" బయటకు లాగడానికి పూనుకున్నాడు వాడు.

"అదే. మీరు అనుక్కొనున్న చెట్టే. అప్పటికింకా దానికి కాపందుకోలేదు ఆ దెయ్యం ఒక్కసారి ఆకుమీద పడుకుందో లేదో ఆ యేట్నుంచీ ఒకటే కాపు. గోతం దిగగా గోతం. అందుకే నన్నమాట. దెయ్యాల్లో కొన్ని మంచివి వుంటాయి. మంచోళ్ళు సచ్చిపోయినా బ్రహ్మదలక ఆ బూవినే పట్టుక్కూచుంటారు."

"ఆ స్త్రీ బ్రతికుండగా మిమ్మల్ని ప్రేమించిందా?" గంభీరంగా అడిగాడు హృదయనాథ్.

సుబ్బిరెడ్డి నావేపు చూడసాగాడు — "ఏడికేమైనా పిచ్చా?" అన్నట్లు. తరువాత ఏంరగడ జరిగేదో కాని రోడ్డు మీద చిన్న కలకలం వినిపించి అటు చూశాం.

ఐదారుగురు పేద వాళ్ళు వంతెన వేపు వస్తున్నారు ఊళ్ళోంచి. ఒక ఆడ మనిషిని తన్నుకుంటూ, తోసుకుంటూ ఏడుస్తూ ముగ్గురు స్త్రీలు నడిపిస్తుంటే ఇద్దరు వయసు మళ్ళిన మొగాళ్ళు నిశబ్దంగా వెనకే వస్తున్నారు. వాళ్ళకి మరో పదడుగుల దూరాన ఓ మాసిన గూడ కట్టు పంచె ధరించిన నడి వయస్కుడు నడుస్తూ ఏదో పిచ్చిగా మాట్లాడుతున్నాడు.

సుబ్బిరెడ్డి వాళ్ళని నిదానంగా చూసి మావేపు తిరిగి "ఆదెమ్మే. బూతవయిద్యుడి కాడికి తోలకెళ్తున్నారు. అయ్యోవదాల మనిసున్నాడే ఆడు దానిమొగుడు సద్దిగాడు. తాగుబోతెదవ. దెయ్యమే కాకుండా ఈడూ దానికి పీడే. రోజూ నాలుగు సీసాలుపట్టించి పెళ్ళాన్నితక్కొడ్తాడు. రామ రామ! అని" వాళ్ళని పరిచయం చేశాడు.

నిగిరి గంతేశాడు హృదయనాథ్ "మేం వచ్చింది అందుకే. ఆదెమ్మ దెయ్యం కేసుని స్టడీ చేయడానికే. ఈ ట్వెంటియత్

(36వ పేజీ చూడండి)

పెంపరిలో, స్వాహిలో ఇంకా దెయ్యాలూ వేపుళ్ళూ అంటూ అమాయక ప్రజల్ని మోసగిస్తోంది పాలక వర్గం. వీళ్ళకి పురోహితుల సపోర్టు! ఈ మూఢ నమ్మకాలే పుచ్చిపోయిన కాలం చెల్లిన పీడక వ్యవస్థకి పునాది. సుబ్బిరెడ్డిగారూ దానికి మీరేమంటారు'' అని అరిచాడు.

''హృదయనాథ్ గారూ! దాన్ని దెయ్యం పట్టుకుంటే నేనేం చెప్పను? నేను దెయ్యాలకి సర్టిఫికెట్లు రాసిచ్చే తాసీల్దారునా, గెజిటెడ్ ఆఫీసర్నా? చేస్తే అలాంటి పని ఏ లాంటి సహాయకున్నోళ్ళే చెయ్యాలి. ఈ ఊరిలో సదమూడు దెయ్యాల్ని శాంతిన్ చేశాం, గవాపురంలోని మునసబు దెయ్యం అక్కడ పిల్లలకి నచ్చలేదంట. దాన్ని పుడత పాడు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాం అంటూ పత్రికా విలేఖరులతో రాసేదానికి నేనం ఒప్పుకుంటున్నానా? ఏంటి మూర్ఖులు, మీ ప్రిన్సిపల్‌గారింటికి వెళ్ళి చెప్తే కథలా అని ఒక్క మాటనవు. ఎందుకంటావులే. మీరూ మీరూ ఒకటే. అసలే గొడవలు తెచ్చుకోవాలని నమ్మకూడదు.' అని కస్సుమని మొదలెట్టాడు సుబ్బిరెడ్డి. అతను మంచి సోషలిస్టు, సహృదయుడు కూడా.

కాని హృదయనాథ్ అదేమీ వినే స్థితిలో లేడు. పైగా వెంటనే తన సూట్‌కేస్ పట్టుకు బిలపడి ''పదరా రాజా. ఆ దేవరాలు ఆదెమ్మనీ, ఆమె మూఢ కుటుంబం ఏ క్రూర హింసలకి గురి

# దెయ్యాలు లేవు జాగ్రత్త

(18వ పేజీ తరువాయి)

చేస్తోందో చూద్దాం.'' అన్నాడు. వాళ్ళే వ్యాగు వెళ్తున్నారో, వింత దూరమో, వెళ్ళి వచ్చేసరికి ఆకలేసి వాడిపోత మేమో, అని నేనాలోచిస్తున్నాను. అందుకే వాడి మాట ఆలోచించడు. ప్రతి ఉద్యమకారుని వెనకాల నాలాటి సారధి సచివుడుగా ఉండి వుండాలి. లేకపోతే తిండీనిద్రా లేక చస్తారు.

నేమిద్దరం వింతచెప్పినా హృదయనాథ్ హృదయం కరగలేదు. వాడికి తోచదు; చెప్తే వినడు. అదే ఈనాటి 'కార్యశూరుల' లక్షణం. కాకపోతే ఇంత మంది దేశం కోసం కృషి చేస్తుంటే దేశం మంచి వేపు పోదేమి? ఉసూరుమంటూ లేచాను. రాత్రి నిద్ర లేదు, ఉదయమింకా మెడిటేషన్ కాలేదు. చిరాగ్గావుంది

సుబ్బిరెడ్డి వింతో దిగులు పడుతూనే మాకు సదుపాయాలన్నీ ప్లాన్ చేశాడు. ఆ వూళ్ళో వున్న తన బంధువు ఇంట్లో ఒకగది ఖాళీ చేయించమనీ, భోజనాలు సిద్ధం చేయమనీ ఓ పాలేరుని ఉడతపాడు అర్జంటుగా తరిమాడు. మాకు గైడ్‌గా మరొకణ్ణి పంపాడు.

ఉడతపాడు చేరేసరికి పదిన్నరైంది. అప్పటికి గోపాల్ పేరు సుభాన్ కూడా అయింది. చెంచురెడ్డిగారింట్లో అల్లుడి మర్యాదలు జరిగాయి. స్నానం చేసి టిఫిన్. లో కూర్చున్నాను మధ్యలో నన్ను ముట్టుకుంటే చంపేస్తానని సుభాన్‌కి మాట యిచ్చి.

గోపాల్ ధ్యానం నిర్విఘ్నంగా సాగిపోయింది. శరీరాన్నీ మనసునీ రెక్సోనా సబ్బుతో కడిగేసి నవవికసిత పుష్పంలా తాజాగా చేసింది.

ధ్యానం పూర్తిచేసి కళ్ళు తెరిచాను. సుభాన్ [గోపాల్] ముటముటలాడుతున్నాడు. ''విద్యావంతుల్లో కూడా ఇలాంటిమూఢనమ్మకాలుండబట్టే దేశం ఇలా వుంది'' అన్నాడు గుర్రుగా.


''మూఢనమ్మకమో కాదోగాని ఇది లేకపోతే నిన్నూ నీ వాగుడుని భరించే ఓపిక నా కుండదు. అపుడు నువ్వూ, నీ పత్రికా, నీ ఏకైక స్నేహితుడూ - ఏమీ మిగలవు.'' అని ప్రశాంతంగా వాడినోరు మూసి, ''పద శేషయ్య గారింటికి ఈ పాటికి దెయ్యాన్ని బంధించేస్తే మనం చూసేదేమీ వుండదు'' అని బుజ్జగించాను. చెంచురెడ్డిగారమ్మాయి సునంద (ఏడోక్లాస్ ఏ సెక్షన్)కి మేం ఎక్కడికెళ్తున్నామో చెప్పి బయల్దేరాం.

శేషయ్యగారిల్లు తాతలనాటిది మూడు వంతులు శిధిలమైంది. దానికి పదిగజాల ఇవతల విశాలమైన అరుగులున్నాయి. వీధి నానుకుని. అక్కడ కూచొని ఉన్నారు ఆదెమ్మ కుటుంబీకులు. ఆదెమ్మ నిలుచుని రకరకాలుగా ఒళ్ళు విరుచుకుంటూ ఏడుస్తూ, నవ్వుతూ, అందర్నీ తిడుతూ గాలితో యుద్ధం చేస్తూ నానా రభసా చేస్తుంటే ఆవిడని అదుపులో పెడుతున్నారు ఇద్దరాడవాళ్ళు.

సుభాన్ బుల్లెట్‌లా వెళ్ళి ''ఏడీ ఆ ప్రజా వంచకుడు?'' అనడిగాడు. అర్థంగాక ''ఎవ్వరండీ'' అన్నాడు ఒకతను.

''వాడే ఆ శేషయ్యగాడు. మూఢనమ్మకాలతో ప్రజల్ని మభ్యపెడుతూ బొజ్జ పెంచుతున్న ద్రోహి'' అని అరటి పండొలిచి పెట్టినట్లు వివరించాడు.

''ఈడ అలాంటోళ్ళెవరూ లేరండి. ఇది శేషయ్యగోరిల్లు'' అన్నాడతను. పైగా సుభాన్‌కి సాయం చేద్దామని 'ఆ ముందింట్లో అడగండి. అసలు మీరడిగేమనిషిది ఈ ఊరో పక్కూరో. గోదారొతల ఉడతపాడు వుందండి. అక్కడంతా రాజులు.' అని చెప్పాడు.



“పచ్చికోడా గుర్రమెక్కితే గుర్రం ఏలా తన్నిందిరా నిన్ను? దానికాళ్ళు నెత్తి మీదున్నాయా?” అని శృతి కలిపింది ఆదెమ్మ బుగ్గలూరించి గాలి స్పీడుగా ఊది ఆ గాలిని గుప్పెట్లో పట్టుకుంది.

“ఆదెమ్మగారూ క్షమించండి దెయ్యాలు లేవు. ఇది మూఢనమ్మకం. ధనికవర్గమూ, పురోహితవర్గమూ శ్రమజీవుల్ని దోచుకోడానికి పెట్టిన కట్టు కథలివి” అన్నాడు సుభాస్.

“ఎవర్రా ఆ పేలాపన? నోర్మూసుకో!” పదహారుగురు మంటపొలిలూ శంకర్ జైకిషన్ ఆర్కెస్ట్రాతో కలిసి వందమైకుల్లో పాప్ సాంగ్ అందుకున్నంత బిగ్గరగా, భూమి అదిరిపోయేలా ఓ పురుషస్వరం ఆ పాత ఇంట్లోంచి వినపడింది. అందరం ఒక్క క్షణం అలా వుండిపోయాం. ఇది మనిషి గొంతా రాక్షసి గొంతా అనిపించింది నాకు. గుండె దడదడలాడింది.


నేను కొద్ది క్షణాల్లో తేరుకుని చుట్టూ చూసేసరికి ఓ వింత దృశ్యం కనిపించింది. ఆదెమ్మ ఒక బంధువు ఒళ్ళో తల పెట్టుకుని పడుకుని వుంది. మిగతా వాళ్ళు ఏవో గుసగుసలాడుతున్నారు. సుభాస్ వేళ్ళు చెప్పల్లోకి దూర్చి గుడ్లు మిటకరిస్తూ కూర్చున్నాడు.

ఓ నిముషం గడిచాక తగ్గు స్థాయిలో మాటలు మొదలెట్టారు ఆదెమ్మ కుటుంబీకులు. దెయ్యం పట్టిన తర్వాత ఆదెమ్మ నిద్రపోడం ఇప్పుడేనట. ఇప్పాళ్ళా నిద్ర పోయేది కాదు తిండి తినేది కాదు. ఇంట్లో కూడా ఎవర్నీ నిద్ర పోనివ్వదు. ఏడ్చి ఏడ్చి అలసిపోయిన పాపలా నిద్రపోతున్న ఆదెమ్మని చూస్తుంటే నా హృదయాన్ని ఎవరో పటకారుతో మెలితిప్పుతున్న బాధ కలిగింది. వీళ్ళకి రెక్కాడితే కాని డొక్కాడదు. ఒకప్పుడు రెక్కాడినా డొక్కాడదు. దానికి తోడు ఈ దెయ్యమో కాదో ఏదైతేనేం ఇదో పీడ. గతం వారం రోజులు యాతన తోనూ వడిలిపోయిన మొక్కలా అయిపోయింది ఆదెమ్మ. ఈ బాధలు తప్పవా మనుషులకి? పేదరికం, నిరక్షరాస్యత తొలగిస్తే దెయ్యాలు పోతాయా మనుషుల మనస్సుల్లోంచి? అమెరికాలో కూడా నమ్ముతున్నారుగా మరి... ఇలా నేను ఆలోచిస్తుంటే నుదుట పెద్ద కుంకుమ బొట్టుతో చేతిలో ఓ సత్తెంతో మాంత్రికుడు శేషయ్య వచ్చాడు. వాళ్లందరూ దణ్ణం పెట్టారు.

శేషయ్య కంచుకంఠం మళ్ళీ మోగింది. “ఏవరిక్రా దెయ్యం?”

“ఈపిల్లేనండి. ఇప్పుడే తొంగుందండి. యీ వారం రోజుల్నించీ రేత్రీ పగలూ వొకటే బాద. అన్నం ముట్టడం, ఏడ్వరోడం మానేసింది. తవరే రచ్చించి కాయాలండి. తమ పేర్చెప్పుకుని...” ఆదెమ్మ మేనమామ వీరయ్య చెప్పకు పోతున్నాడు.

శేషయ్య నిద్ర పోతున్న ఆదెమ్మమీద నిదానంగా నిమిషం సేపు చూపు నిల్పి తరవాత తల ఊపి చిరునవ్వు నవ్వాడు, “నే


లైట్ రూఫ్  ఆస్ఫాల్టు రేకులు

# కోళ్ళఫారములకొక ప్రత్యేకత
# మన్నికలో పేరెన్నిక గన్నవి.

విదేశసాంకేతిక సహకారముతో తయారగుచున్నవి. విదేశములకుగూడాఎగుమతి అగుచున్నవి

ఉత్పత్తిదారులు:
**లైట్ రూఫింగ్స్ లిమిటెడ్,**
226—లాయడ్సురోడ్, మద్రాసు—600086
ఫోను నెం. 810725/6/7

సోల్ డిస్ట్రిబ్యూటర్సు:
(ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రములకు)
**బాలాజీ & కంపెని**
పెద్దిభొట్లవారివీధి, గవర్నరుపేట, విజయవాడ—2,
ఫోను నెం. 74979 & 72484.



1979 మే నెలలో వెల్లటూరులో నవరంగ్ చిత్రకళా నికేతన్ వారు నిర్మించిన 6వ అఖిల భారత బాలల చిత్రకళా ప్రదర్శనంలో అత్యుత్తమ చిత్రంగా ఎన్నికైన వర్ణచిత్రం "పేరంటానికి" రచన: శ్రీ ఐ. జె. సన్యాసిరావు, అరసవిల్లి.

వ్వేసేందుకే మీ లెద్రా. ఆ దెయ్యం ఎప్పుడో ఉడాయించింది. మీ రిక్కడికి వచ్చేసరికి వుంది. ఇప్పుడు లేదు. పిల్లకేం భయ్యాలేదింక. ఇంటికెళ్ళేసరికి మామూలుగా మిలా అయిపోతుంది. తీసుకెళ్ళండి" అన్నాడు.

వీరయ్య కంగారు పడ్డాడు. "పంతులు గోరూ కనికరించండి. డబ్బు లేనోళ్ళం అని యిసిరి కొడతన్నట్టున్నారు. మీ రెంత సెప్తే అంతా యిచ్చుకుంటాం. పిల మామూలు మనిసయితే సాలు. డబ్బు ఎప్పుడేనా వొత్తుంది కట్టపడితే" అని జేబులోంచి కొన్ని నోట్లు తీశాడు. అందివ్వబోతూంటే శేషయ్య మళ్ళీ నవ్వి "నీయిల్లు బంగారం గానూ. నేను చెయ్యని పనికి నాకు డబ్బెందుకురా? అలా తీసుకుంటే నా విద్యంతా ఎగిరిపోతుంది. నేను పూజలో వున్నాను మీరిక్కడికివచ్చేసరికి ఇంట్లోవాళ్ళు దీని పేరు చెప్పారు మిమ్మల్నడిగి. అవునా? ఆ తర్వాత ఎవరో కాకిలా అరుస్తుంటే అక్కడ నా చెవులు పగిలిపోతున్నట్లనిపించి కసిరాను. అవునా? అంతేనా నేను మీకోసం ఇంకేమైనా చేశానా? నాకు కోపం తెప్పించకు డబ్బు లాశపెట్టి. కావలిస్తే ఈ విభూతి ఇస్తాను; పొట్లం కట్టి. దానికి రూపాయి పావులా అవుతుంది" అన్నాడు.

వీరయ్య ఏదో గొణుక్కుంటూ రూపాయి పావలా గడపమీద పెట్టి విభూతి పొట్లం తీసుకున్నాడు.

శేషయ్య నన్నూ సుభాన్‌ని చూసి ఆశగా "మీపని ఏమిటి? విభూతా, రక్షరేకా, తాయెత్తా? అన్ని రకాలూ వున్నాయి. పది రూపాయల పావలా నుంచి అర్థ నూటపదహార్ల వరకూ. మీకు నచ్చినది తూగ్గలిగినదీ తీసుకోండి" అని మా క్కొంచెం దూరంలో కూర్చున్నాడు. ఆయన మీద జాలితో – అంతకంటే ఆయన కూలిపోతున్న ఇంటిమీద జాలితో – రెండు పదింపావలా తాయెత్తులు కొన్నాను. అర్ధరూపాయి కన్సెషన్ కూడా ఇచ్చాడు శేషయ్య. ఆ తర్వాత దెయ్యాలెన్నిరకాలో, దేన్ని ఎలా ఎదుర్కోవాలో, తన పనిలో సాధక బాధకాలేమిటో శేషయ్య చెపుతూ ఉండగా మూడుసార్లు మాకు వెంచురెడ్డిగారింటి దగ్గర్నుంచి భోజనానికి పిలుపు వచ్చింది. చివరికి రెండు గంటలకి లేచివెళ్ళి, పూటుగా తిని నిద్రపోయాం. నేనూ సుభానూ.

నేం నిద్రలేచేసరికి ఆరుగంటలయింది. తూర్పునించి చీకట్లు ప్రవహిస్తున్నాయి. కాఫీలు తాగి వెంచురెడ్డిగారితో పదినిమిషాలు కాలక్షేపం చేసి సెలవు తీసుకున్నాం. ఏంచేతో సుభాన్ ముభావంగా వుంటున్నాడు. అదో వింత అనుభూతి నాకు. చాలా ఆశ్చర్యం కూడానూ సముద్రం నిశ్శబ్దంగా వున్నట్లు.

ఊరు దాటి పొలంగట్ల మీద నడుస్తూ "త్వరగా నడు. అవతల సుబ్బిరెడ్డి మనకోసం ఎదురు చూస్తుంటాడు." అన్నాను.

సుభాన్ వెంటనే వేగం హెచ్చించి పది సెకన్లు కాగానే నేలమీదచతికిల పడ్డాడు. "మునిసిపల్ చెత్తబండి లాగే ఎద్దులా అడుగడుగునా ఈ హాల్ లేమిటి లేవోయ్" అన్నాను.

"కాదు నీతో చర్చించాలి కూర్చో" అన్నాడు సీరియస్‌గా.

కూర్చున్నాను.

"శేషయ్య దెయ్యాన్ని నిజంగా వదలగొట్టాడా?"

"దెయ్యం నిజంగా ఉందంటావా?" మాటి ప్రశ్న వేశాను.

"లేదనుకో. కాని ఆదెమ్మ అంతసేపూ చేస్తున్న గొడవ మానేసి నిద్రపోయింది కదా. ఏదో జరిగి ఉండాలి."

నాకూ అర్థం కావటంలేదు. ఓ పది నిమిషాలు జరిగిందంతా జాగ్రత్తగా గుర్తు చేస్తున్నాను. మనస్సులో 'షాక్ థెరపీ' అనే మాట మెరిసింది హఠాత్తుగా. ఆదిసంగతి సుభాన్ చేస్తున్న గోల వినపడి శేషయ్య ఆపమని అరిచాడు కదా. ఆ గావుకేక సుభాన్‌నీ, నన్నూ, మిగతావాళ్ళనీ అదరగొట్టింది కదా. ఆదెమ్మ ఆ షాక్‌కి సొమ్మసిల్లి పోయుంటుంది. ఎలక్ట్రిక్ షాక్ ట్రీట్‌మెంట్‌లోనూ అదేగా జరిగేది. ఎటొచ్చీ ఎలక్ట్రిక్ షాక్ యిస్తే మెదడు దెబ్బతినే అవకాశముందనీ ఇప్పుడు కొందరు సైకాలజిస్టులు అంటున్నారు. శేషయ్య షాక్‌లో అలాంటి ప్రమాదం లేదు. (చెవులు పగలచ్చనుకోండి. అది వేరే విషయం) అదే చెప్పాను సుభాన్‌కి. నా సిద్ధాంతం నమ్మేడో లేదో కాని, వాడేం మాట్లాడలేదు.

బాగా చీకటి పడింది. సంచిలోంచి టార్చి తీసి నడుస్తుంటే గంటలో కొండగుంట రోడ్డొచ్చేసింది. వంతెన వచ్చింది మరోగంటలో. అక్కడ మళ్ళీ కూలబడ్డాడు సుభాన్.

"లేవరా బాబూ. మా అల్లుడు, అతని పెళ్ళాం, పిల్లలూ మన కోసం ఎదురు చూస్తూ తిండి తినకుండా మాడిపోతుం

**రచయితలకు మనవి**

జూన్ ఒకటో తారీఖు నుంచి తపాలా రేట్లు మారేయి. ఈ మార్పును గమనించి తదనుగుణంగా తపాలా బిళ్ళలను అతికించి మాకు పంపే ఉత్తరాలు, బంగీలు పోస్టు చేసి రచయితలు పాఠకులు మాతో సహకరించాలని మనవి.

— సం:

# వంటలు



## బొయ్ తాళ్ బన్

కావలసిన వస్తువులు :- గుమ్మడికాయ ఒక కే. జీ (తీపిది), కొబ్బరికాయ సగం, ఏలకులు అయిదు లేక ఆరు, వరిపిండి 200 గ్రా., మైదా 50 గ్రా., నెయ్యి లేదా డాల్డా పావు కేజీ, ఉప్పు తగినంత.

తయారుచేయు విధానం :- మొదట గుమ్మడికాయపై తొక్క తీసి, శుభ్రంగా కడిగేక, చిన్న చిన్న ముక్కలుగా తరుక్కోవాలి. పిమ్మట కొంచెం నీరు పోసి ముక్కలను మెత్తగా ఉడికించాలి. ఈ లోపల కొబ్బరిచెక్క కోరుకుని సిద్ధంగా ఉంచుకొనవలెను. ఏలకలు పొడి చేయవలెను. మైదాపిండి, వరిపిండి, ఏలకపొడి, ఉప్పు, కొబ్బరికోరుతోపాటు ముద్దగా చేసుకుని ఉడికిన గుమ్మడికాయ ముక్కలతోపాటు కలిపి, బాణలిలో మరుగుతున్న నెయ్యి లేదా డాల్డాలో పోసి కలియబెట్టాలి. తర్వాత బాణలి దించుకుని, బాణలికి సరిపడ్డ మూతపెట్టి మామూలు రొట్టె కాల్చుకున్న మాదిరిగా దాని మీద నిప్పులు పోసి కాల్చాలి. యిది మామూలు బియ్యపునూక రొట్టెకంటే బావుంటుంది. ఒరిస్సా ప్రాంతంలో యీ వంటకం ఎక్కువగా చేస్తుంటారు.

– శ్రీమతి ప్రభా మల్లిబాబు.

## ఉండే చౌడా

కావలసిన వస్తువులు:- కంది పప్పు 1 పావుశేరు, శెనగ పప్పు 1 పావుశేరు, ఎండు మిరప కాయలు–10–14, చింతపండు–200 గ్రాములు, ఇంగువ -చిన్న ముక్క, పచ్చికొబ్బరి చిప్ప–1, మినపప్పు – 2 టేబిల్ స్పూన్లు, పసుపు – చిటికెడు, ఉప్పు-2 టేబిల్‌స్పూన్లు.

తయారుచేయు విధానం:- కంది పప్పు, శెనగపప్పు, మినపప్పు మూడూ నానబోసి నానిన తర్వాత వడబోసి మిరపకాయలు, ఇంగువ, ఉప్పు అన్నీకలిపి గట్టిగా మరియు బరకగా రుబ్బవలెను. రుబ్బిన పిండిలో రెండు టేబిల్ స్పూన్ల వేరుశెనగ నూనె, కొబ్బరికోరుకూడా కలిపి సపోటాలంతేసి ఉండలు చేయవలెను. పులుసుకు చింతపండు పిసికి నీళ్ళుగా చేసుకుని పైచెప్పిన ఉండల పిండిని పులుసులో కలిపి కొద్దిగా పుప్పు వేసి స్టీలు గిన్నెలో సన్నటి సెగమీద మరుగుతున్నపుడు ఉండలు ఒకదానికొకటి తగలకుండా వట్టినన్ని ఉండలు గిన్నెలో వేసి ఉడకబెట్టాలి ఉండలు పులుసులో పైకి తేలినపుడు ఉడికినట్లు గమనించాలి. వాటిని చేతో ముట్టుకుని చూస్తే గట్టిగా వుంటాయి. గరిటతో ఉండలు చితక్కుండా, అడుగంటకుండా బాగా కలపాలి. అంత పిండిని ఉండలుచేసి ఉడికించి తీసుకున్న తర్వాత ప్లేటులోకి తీసుకోవాలి. కొద్దిగా ఆరిన తర్వాత అన్నంలో ఉండలు చిదిపి కలుపుకుని తింటే రుచిగా వుంటాయి.

– శ్రీమతి వేంకట సుబ్బమ్మ.

---

## దెయ్యాలు లేవు జాగ్రత్త

టారు.'' అని వాడి చెయ్యిపట్టి లేవదీయబోతే చుర్రుమంది జ్వరంతో సుభాన్ ఒళ్ళు కాలిపోతోంది.

చుట్టూ నీటు మాసినా సిరా లాంటి చీకటి. అద్భుతమైన ఘనీభవించిన చీకటి. యోగి హృదయంలోని దివ్య తేజంలా, త్రికాలాతీతమూ, అనంతమూ అయిన శుద్ధ చైతన్యంలా సృష్టినంతనీ మాయం చేస్తున్న చీకటి. సముద్రంలా నలు దిక్కులా నిండి మేడల్ని, పాకల్ని, మనుషుల్ని, పశువుల్ని ప్రశాంతంతో నింపేసిన చల్లని చీకటి.

నా గుండెల్లో మాత్రం మినుకు మినుకు మంటోంది ఆందోళన ఈ గోపాల్‌గాణ్ణి ఊళ్ళోకి ఎలా చేర్చడం? వాణ్ణి జాగ్రత్తగా ఒకచేత్తో పట్టుకుని పక్కని నేనూ కూర్చున్నాను. సుబ్బిరెడ్డి పొలం దిక్కు నించి చీకటి మీద తేలుతుంటూ వస్తున్న పాటని వింటున్నాను. ఎవరో నిశ్చింతగా చీకటేగా ఎవరూ చూడరులే అనే ధీమాతో, చాలా కర్కశమైన పెద్దగొంతుతో పాటలు పాడుతున్నాడు. కొన్ని రామ కీర్తనలూ, కొన్ని బ్రహ్మరాము కీర్తనలూ, మధ్య మధ్య జావళీలూ, ఒక రకపు ధ్వనిక తెలుగు కవిత్వంలా కసిగా, గంభీరగా అర్థ రహితంగా నిషప్పానీగా పాడుతున్నాడు. పొలాల్లోంచి రైతుల కేకలు అప్పుడప్పుడు గాలిమీద తేలి వస్తున్నాయి. పన్నెండయింది.

గుర్రం బండి ఒకటి ఆ రోడ్డున వస్తూంటే లేచివెళ్ళి అటకాయించాను బండి సాయోబు నన్ను గుర్తుపట్టేడు. బండి ఆపి ఎక్కి కూర్చోమన్నాడు. సుభాన్ సంగతి చెప్పగానే దిగాడు. ఇద్దరం వాణ్ణి మోసుకుపోయి బండిలో పడుకోబెట్టాం. నేను బండెక్కి సాయోబుకి ఓ సిగరెట్టిచ్చి, నాదీ తనదీ వెలిగించాను. ఊళ్ళో విశేషాలు చెబ్తూ గుర్రాన్ని అదిలించాడు సాయోబు.

''దెయ్యం ఉండే'' చింత చెట్టు సమీపించేసరికి నాకు ఉదయం సుబ్బిరెడ్డి చెప్పిందంతా గుర్తొచ్చింది. ఇందాకట్నుంచీ తనగానంతో నన్ను ఆకట్టుకున్న ''మధుర'' గాయకుడు ఆ చెట్టుకిందే కూర్చుని ఉండటం గుర్రబ్బండి దీపం కాంతిలో కనిపించింది.

''ఎవరతను''

''అడా! తాగుబోతు పద్దయ్య. బలి నాయుడుగారి పెద్ద పాలేరు. పొలం కాపలా కని వచ్చి పెడతాగ యిక్కడే కూకుంటాడు. యీగాడి బారియాకే దెయ్యం పట్టింది. ఏదెన్నికి యీ పెట్టాడ పుల్లలేరు కుంటుంటేనేగదా దెయ్యం పట్టింది. తయాలు దిగి పోయిందట—''

అంతదాకా జ్వరం మైకంలో జోగుతున్న సుభాన్ మెడపైకెత్తి ''ఈ దెయ్యం అందర్నీ పట్టదా'' అన్నాడు హీన స్వరంతో. బండి సాయోబు గల గలా నవ్వి గుర్రాన్ని ఓ సారి కొరడాతో కొట్టి, ''అల్లాని నమ్ముకుంటే సైతాన్ కూడా నునకాడికిరాడు. దెయ్యాలకి రూల్లుంటాయి కొన్ని పెంకి దెయ్యాలికి మాత్రం యిలా కొట్టాల్సిందే కొరడాతో. అద్దదీ గుర్రం'' అని కర్రతో బండి చక్రం అకుల్ని అడ్డుతూ టకటకలాడించాడు.

ఐదు నిమిషాల్లో సుబ్బిరెడ్డి ఇల్లు చేరుకున్నాం. ఆ యిల్లు ఇంటా బయటా విద్యుద్దీపాల కాంతితో నిండి మెరిసిపోతోంది.